

భైంసాటౌన్ : కారు గుర్తుకు ఓటు వేస్తామని మ్యానిఫెస్టో ప్రదర్శిస్తున్న బీడీ కార్మికులు



భైంసాటౌన్ : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోతుల్‌గాం బీఆర్ఎస్ కార్యకర్తలు



మొగిలి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యం

- ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి
- కాంగ్రెస్‌ను నమ్మవద్దు..
- వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ సర్కారే
- ప్రజలు అండగా ఉండాలని సూచన
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- ఊరూరా నేతల ప్రచారం



కుభీర్ : డోడర్న తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

భైంసా, నవంబర్ 6 : అన్నివర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి తరోడా గ్రామం నుంచి కాంగ్రెస్, బీజేపీ నుంచి మైనార్టీ, ఎస్సీ మోర్చా నాయకులు ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగుతుందని చెప్పారు. సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని, కేవలం మోసపూరిత మాటలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మన ప్రాంత అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌లో కలిసి రావాలని మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు విలాస్‌గాదేవార్, అఫ్రోజ్‌ఖాన్, మైనార్టీ నాయకులు ఉన్నారు.

### కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేస్తాం..

భైంసాటౌన్, నవంబర్ 6 : కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారిగా సీఎం చేస్తా మని కోతుల్‌గాం ఓటర్లు పేర్కొన్నారు. మండ లంలోని కోతుల్‌గాంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీడీ కార్మికులు (బీడీ పెన్షన్ లబ్ధిదారులు) మాట్లాడుతూ తమ జీవితానికి భరోసానిచ్చిన సీఎం కేసీఆర్ కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. మాజీ జడ్పీటీసీ సూర్య కాంత్ రెడ్డి, స్థానిక నాయకులు భూమేశ్, వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూమారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, నాయకులు రాంకుమార్, సచిన్ పటేల్, పోతన్న, రాజేందర్, మధుసూదన్ రెడ్డి, మహేశ్, గోవర్ధన్ రెడ్డి, అమేందర్ రెడ్డి, ఎంపీటీసీ మాణిక్, సర్పంచ్ ప్రవీణ్, బిజ్జూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కుంటాలలో..


కుంటాల, నవంబర్ 6 : అంబుగాం, మెదన్‌పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, ప్యాక్స్ చైర్మన్ గజ్జారాం, రైతుబంధు సమితి అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్, నాయకులు రమణ గౌడ్, రాకేశ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు దత్తు, చౌహాన్ రాజు, తాటి మహేశ్ తదితర ఉన్నారు.



కుంటాల : అంబుగాంలో బీఆర్ఎస్‌కే మా మద్దతు అని నినదిస్తున్న గ్రామస్తులు



భైంసా : బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న మైనార్టీ నాయకులు



బాసర : ప్రచారం నిర్వహిస్తున్న రమాదేవి, నాయకులు

### బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం..

తానూర్, నవంబర్ 6 : బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతారెడ్డి పేర్కొన్నారు. మొగిలి, మసల్గ, మసల్గ తండా గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌యాదవ్, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌పటేల్, సర్పంచులు పుండ్లక్, బాలాజీ, అబ్దుల్‌గనీ, సంతోష్‌పటేల్, ఎంపీటీసీ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, లస్మన్న, భగవాన్ పవార్, ధర్మేందర్, జ్ఞానేశ్వర్, భీంపవార్, పాషా ఖాన్, బాలాజీ, వీరేశ్, గౌతమ్‌పవార్ పాల్గొన్నారు.

### కుభీర్‌లో..

కుభీర్, నబంబర్ 6 : డోడర్న, సాయినగర్, రాంనాయక్ తండా, మోహన్ నాయక్ తండా, డీఎస్టీ తండా, కేఎస్టీ తండా, మల్లేశ్వర్ తండాల్లో బీఆర్ఎస్ మండల నాయ కులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి విఠల్‌రెడ్డికి మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ మొహియుద్దీన్, మండల పార్టీ నాయకులు తూం రాజేశ్వర్, ఎన్నీల అనిల్, మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహాన్, డాక్టర్ పెంటాజీ, కుభీర్ సర్పంచ్ పానాజీ విజయ్, దత్తహరి పటేల్, బాపురావు, సంజయ్ చౌహాన్, కందూరి బడా సాయినాథ్, కాశీనాథ్, సాహెబ్ రావు. దిగంబర్ పటేల్, శేరి సురేశ్, కల్యాణ్, మాన్కర్ సురేశ్ పాల్గొన్నారు.

### బాసరలో..

బాసర, నవంబర్ 6 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. రమాదేవి బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను వివరించారు.





పట్టుకున్న మద్యంతో పోలీసులు

## మద్యం పట్టివేత

కుంటాల, నవంబర్ 6 : కల్లూర్ గ్రామంలో ఒక టీ హోటల్‌లో ఎస్ఐ హన్మండ్లు ఆధ్వర్యంలో దాడి చేశారు. రూ. 7128 విలువ గల రూ. 6,480 లీటర్ల మద్యం వెలికి తీసి సీజ్ చేశామని ఆయన తెలిపారు. ఇటువంటి హోటల్, దుకాణాల్లో లిక్కర్ అమ్మితే బాధ్యులపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# గమ్యం యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కుంటాల, నవంబర్ 6 : ఆర్టీసీ గమ్యం యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కుంటాల విలేజ్ బస్సు ఆఫీసర్ గుద్దెటి శ్రీనివాస్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో గమ్యం యాప్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. ప్రైవేటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్టీసీ సేవలను ఇంటి వద్దే వినియోగించుకునేందుకు గమ్యం యాప్ ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ యాప్‌తో ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్‌లకు సంబంధించిన వివరాలు ఇంటి వద్దే తెలుసుకొని నిర్ణీత సమయానికి బస్ స్టేషన్లకు వెళ్లి ప్రయాణం చేయవచ్చన్నారు. ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి తమ విలువైన ప్రాణాలను కోల్పోవద్దని, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకునేందుకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరారు. విద్యార్థులు, దివ్యాంగులు, కిడ్నీ రోగులకు బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తున్నదన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విలేజ్ బస్సు ఆఫీసర్